# యోహాను సువార్తకు పరిచయం

క్రొత్త నిబంధన పరిచయంలో యోహాను సువార్త పూర్వ చరిత్రకు సంబంధించిన అనేక విషయాలను డోనాల్డ్ గత్రీ దాదాపు వంద పేజీలు సమర్పించాడు. గత్రీ యొక్క ముగింపుతో పాటు ఆ విషయాల యొక్క సంగ్రహము ఈ క్రింద యివ్వబడింది.
**డాక్టర్. ఎడ్డీ క్లోయర్, సంపాదకులు**

## యోహాను సువార్త యొక్క ప్రత్యేక లక్షణాలు

**పాత నిబంధన యొక్క స్థానం**, పాత నిబంధన యొక్క ఒప్పందం, పాత్రలు మరియు వాగ్దానాల పదాల్లో లేక పంథాలో యేసు యొక్క కథనం బయలుపరచబడింది. నీకొదేము యేసును యూదుల బోధకుడుగా చూచాడు (3:2), తన్ను ఎదిరించిన వారికి జవాబివ్వ డానికి యేసు పాత నిబంధన లేఖనాలను వినియోగించాడు (10:34). యేసును గూర్చి యోహాను తెలియజేయడంలో మోషే, అబ్రాహాము అనేవారు ప్రాముఖ్యంగా కన్పిస్తారు. అలాగే గొర్రెల కాపరియనే పాత నిబంధన సాదృశ్యం ఉపయోగించబడింది.

> ... అటు మన ప్రభువు పాత నిబంధనను ఉపయోగించడం, సువార్తికుని యొక్క సొంత కామెంట్స్ అనే రెండును లేఖనమంతా క్రీస్తును సూచిస్తున్నట్టు వహిస్తున్నాయి. ఆయన పాత నిబంధనకు నెరవేర్పైయున్న వాస్తవం, సువార్తల యొక్క భావాన్ని వ్యాఖ్యానించడానికి మనకు త్రోవ చూపవలసి ఉంటుంది.[1]

**పరిశుద్ధాత్మను గూర్చిన బోధ.** ఆత్మను గూర్చి తక్కిన సువార్త రచనల కంటె ఎక్కువగా యోహాను సువార్త తెలియజేస్తోంది. నీకొదేముతో ప్రభువు చేసిన చర్చలోను, 14నుండి 17 అధ్యాయాలలో తన వీడ్కోలు ప్రసంగంలో అపొస్తలులతో ప్రభువు యొక్క చర్చలోను పరిశుద్ధాత్మను గూర్చి ప్రధానంగా ప్రస్తావించబడింది. ఈ సువార్త రచనలో దాఖలు చేయబడిన ప్రభువు పలుకులలో, ఆయన తండ్రి యొద్దకు ఎక్కిపోవునప్పుడు తన శిష్యులకు ఆదరణ కర్తగా పరిశుద్ధాత్మ వస్తాదని స్పష్టపరచబడింది.

**గొప్ప చర్చనీయాంశాలు సాధారణంగా లభిస్తాయి.** అది గొప్ప చర్చనీయాంశాలను పెంపొందించిందని గుర్తించడానికి అందులోని "జీవము," "వెలుగు," "ప్రేమ," "విశ్వాసము," "**నేనే**" మరియు "సత్యము" అనే పదాలను, వాటి ప్రయోగాలను ప్రస్తావించవలసి ఉంటుంది. ఇతర సువార్త రచనల్లో యిలాటివి కొన్ని ఉన్నా, యోహాను సువార్తలో పొందిన ట్రీట్‌మెంట్ – మత్తయి, మార్కు, లూకా రచనల్లో యివ్వబడలేదు.

**పోలికను బట్టి చలనము లోపించడం.** ప్రభువు చెప్పిన సంగతులకు ఈ సువార్త రచనలో ఎక్కువ భాగం కేటాయించబడగా, ఆయన చేసినవాటికి ఎక్కువ సమయం

వెచ్చించలేదు. అయినా, చలనం సంపూర్ణంగా లేనిదై ఉండలేదు. ప్రభువు చేసిన యెరూషలేము ప్రయాణాలను గూర్చి యిందులో దాఖలు చేయబడినట్టు మరి యింకా ఏ యితర సువార్త రచనలోను చేయబడలేదు.

**యేసు యొక్క రూప చిత్రం.** సినాప్టిక్ సువార్త రచనలతో పోల్చినట్టయితే, యోహాను సువార్త "మనుష్య కుమారుడు" అనే పదాన్ని తక్కువగా వినియోగిస్తూ ఉంటుంది; యేసుకును తండ్రియైన దేవునికిని మధ్యగల బాంధవ్యాన్ని ఎక్కువగా వివరిస్తుంటుంది. యూదుల మెస్సీయగా యేసు యొక్క పాత్రను అది స్పష్టపరచుతుంది. యేసు యొక్క మానవత్వాన్ని గూర్చి కూడా యోహాను సువార్త ఎక్కువగా చెప్పుతుంది. కానాలో కుటుంబ సంఘర్షణలో మనం క్షణిక దర్శనాన్ని పొందుతాం. సుకారు బావి వద్ద అలసినవానిగా ఆయనను చూస్తాం. బేతని వద్ద బహుగా వ్యాకులపడి కన్నీరు విడిచినట్టును, సిలువపై దప్పిక గొనినట్టును మనం ఆయనను చూస్తాం.

## గ్రంథ కర్తృత్వము

తాను దాఖలు చేసిన సంభవాలకు రచయిత ప్రత్యక్ష సాక్షి (1:14). అతడు "యేసు ప్రేమించిన శిష్యుడుగా"నూ (21:20, 24), పండ్రెండు మందిలో ఒకడుగానూ కన్పిస్తాడు.

రచయితకు యూదుల ఆచార వ్యవహారాలతో సవివరణతో కూడిన అనుభవ జ్ఞానం ఉంది (2:6; 7:37; 18:28; 19:31-42). (దేవాలయ నిర్మాణము, ప్రజల రాజకీయ తత్వము, ప్రధాన యాజకుల పాత్ర, వారి క్రమము, వగైరాలవంటి.) యూదుల చరిత్ర సంభవాలతో బాగా ఎరుకైనవాడుగా కూడా అతడున్నాడు. దీనికి తోడు, యెరూషలేములోను, పల్లె ప్రాంతాలలోను పాలస్తీనా భౌగోళిక విషయాలతో అతడు పరిచయస్తుడై ఉన్నాడు. గత్రీ యిలా తీర్మానించాడు,

> (అపొస్తలుడైన యోహాను ఈ సువార్తను వ్రాశాడనే నమ్మకం) పారంపర్యానికి సంబంధించిన భావనయై ఉంది, అంతరంగ సాక్ష్యంలో దీనికి ఎంతో సపోర్టు ఉంది. వాస్తవానికి, దానికి వ్యతిరేకత ఎంత ఉన్నా దానిని కాదనే తీర్మానంతో రుజువు చేయగలిగినదేదియు లేదని చెప్పవచ్చు. మొత్తం మీద, ఈ భావనకు దాని యిబ్బందులు లేనిది కానప్పటికిని, ఏ యితరమైన దానికంటెను యిది ఎక్కువ వాస్తవాలకు లెక్క చెప్పుతుంది.[2]

## ఉద్దేశం

బైబిల్లోని పుస్తకాల ఉద్దేశాన్ని దాన్ని చదివేవారు చర్చించడం కద్దు. వాటిలో యోహాను సువార్త మాత్రం ప్రత్యేకంగా నిలుస్తుంది – అందులో దాని ఉద్దేశం స్పష్టంగా చెప్పబడింది. రచయిత తానే యిలా తన ఉద్దేశాన్ని వ్రాశాడు,

> మరియు అనేకమైన యితర సూచక క్రియలను యేసు తన శిష్యులయెదుట చేసెను; అవి యీ గ్రంథమందు వ్రాయబడియుండలేదు గాని యేసు దేవుని కుమారుడైన

క్రీస్తు అని మీరు నమ్మునట్లును, నమ్మి ఆయన నామమందు జీవము పొందునట్లును ఇవి వ్రాయబడెను (యోహాను 20:30, 31).

సంబంధంగల అనేక సంగతులు ఈ సువార్తలో చర్చింపబడినా, విశ్వాసము పుట్టించడం, పెంచడమనేవి రచయిత యొక్క ఉద్దేశపు పరిధిలోనే నిలిచియుండవలసి ఉంటుంది.

## విశేష కాలము

ఒకానొక కాలంలో – రెండవ శతాబ్దపు నాల్గవ భాగంలో యోహాను సువార్త వ్రాయబడి ఉండవచ్చునని చాలమంది పండితులు వాదాడారు. అలాటప్పుడు, దాని రచయిత అపొస్తలుడైన యోహాను కాక వేరొకడై ఉంటాడనిన్నీ, రచయిత ప్రభువైన యేసు యొక్క వ్యక్తిగతమైన పరిచర్యకు ప్రత్యక్ష సాక్షి అయుండడనీ అందులో గుప్తమైయుంది. 1934లో యోహాను 18:31–33, 37, 38 ఉన్న పేఫిరస్ ముక్క – మేన్‌చెస్టర్, ఇంగ్లాండు, జాన్ రిలాండ్స్ గ్రంథాలయంలో దొరికింది. (ఐగుప్తునుండి ఇంగ్లాండుకు 1920లో తేబడిన) నిపుణులు ఆ భాగాన్ని రెండవ శతాబ్దపు మొదటి నాల్గో భాగానికి చెందినదిగా నిర్ణయించారు, అంటే దాదాపు క్రీ.శ. 125 అనుకోవచ్చు. అంటే, క్రీ.శ. 125కే ఎక్కడో ఒక మూలనున్న నైలునది రాష్ట్రంలోనే యోహాను సువార్త ఎరుకైనదని అర్థం. అసలైనది అంతకు ఎంత ముందుగా వ్రాయబడియుండవచ్చో చెప్పలేం.

మనం ముందుగా అనుకున్నట్టే, అపొస్తలుడైన యోహాను ఈ సువార్తను వ్రాసియుంటే, అప్పుడు దాదాపుగా అది క్రీ.శ. 90–100 మధ్య వ్రాయబడి ఉండాలి.

## యోహాను సువార్తకును, సినాప్టిక్ సువార్తలకును మధ్యగల సంబంధం

### పోలికలు

సార సంగ్రహ (సినాప్టిక్) సువార్త రచనలవలె,[3] యోహాను సువార్త బాప్తిస్మమిచ్చు యోహాను కథనం కలిగియుంది. సువార్త రచనలన్నియు శిష్యులను పిలిచిన వృత్తాంతము మరియు అయిదువేల మందికి ఒక సమయంలో ప్రభువు భోజనం పెట్టిన సంగతియు కలిగియున్నాయి.

తక్కిన సువార్త రచనలతో పాటు, యేసు విజయోత్సవంతో యెరూషలేములోనికి ప్రవేశించిన సంగతి యోహాను సువార్త తెలుపుతుంది. అలాగే అన్నియు పేతురు బొంకినదాన్ని దాఖలు చేశాయి. ఎదురు చూచినట్టుగానే అన్నిటిలో, తీర్పు – యేసు యొక్క సిలువ మరణం, పునరుత్థానాల సమాచారం యివ్వబడింది.

**వ్యత్యాసాలు**

సినాప్టిక్ గాస్పల్స్ (సార సంగ్రహ సువార్త రచనలు)లో ఉండి యోహాను సువార్తలో చేర్చబడనివి: వంశావళి, కన్య గర్భమున జన్మ, యేసు బాప్తిస్మము మరియు శోధన, రూపాంతరము, ఉపమానాలు, ప్రభురాత్రి భోజనపు నియమావళి, గెత్సేమనేలోని పోరాటం, మరియు ఆరోహణం అనేవి. యోహాను సువార్తలో ఉండి సినాప్టిక్ గాస్పల్స్‌లో కన్పించనివి: పరిచయ వాక్యము (తొలి పలుకు), యేసు యొక్క తొలి యూదయలోని పరిచర్య, నీకొదేము, సమరయ స్త్రీతో చర్చ, లాజరును బ్రదికించడం, శిష్యుల పాదాలను కడగడం అనేవి. యోహానులో కన్పించినట్టు దీర్ఘ చర్చలు – సినాప్టిక్ గాస్పల్స్‌లో కన్పించవు. ప్రభువైన యేసుతో సంభాషణకై ఇరవై యేడు సమావేశాలు జరిగాయి. వాటిలో ఎక్కువ భాగం యోహాను సువార్తలోనే కన్పిస్తాయి.[4]

యోహాను సువార్తకును తక్కిన సువార్త రచనలకును కాలక్రమ వ్యత్యాసాలు ఉన్నాయి. ప్రధానమైన వ్యత్యాసమేమంటే – బహిరంగ పరిచర్య గలిలయలో జరిగినట్టు సినాప్టిక్ గాస్పల్స్ వర్ణించి, యేసు సిలువలో చనిపోడానికే యెరూషలేమునకు వెళ్లినట్టు దాఖలు చేశాయి. దానికి భిన్నంగా, యెరూషలేమునకు యేసు పలుమార్లు వెళ్లినట్టు యోహాను సువార్త వర్ణిస్తుంది (2:13; 5:1; 7:10).

---

సూచనలు

[1]Donald Guthrie, *New Testament Introduction*, rev. ed. (Downers Grove, Ill.: InterVarsity Press, 1970), 238. [2]Ibid, 264. [3]మత్తయి, మార్కు, లూకా అనే తొలి మూడు సువార్త రచనలు సినాప్టిక్ (సార సంగ్రహ) అని ఎందుకు పిలువబడ్డాయంటే – ఒక సాధారణమైన దృక్పథంలో క్రీస్తు యొక్క జీవితాన్ని అవి అవలోకనం (సర్వే) చేశాయి (sun తో; opsis చూడడం). (W. Graham Scroggie, *A Guide to the Gospels* [Old Tappan, N.J.: Fleming H. Revell Co., 1962], 83). [4]Robert G. Gromacki, *New Testament Survey* (Grand Rapids, Mich.: Baker Book House, 1974), 135.